
# ఏజెంట్ సుబ్బారావు

సుబ్బారావుకు కోపంగా– విసుగ్గా వుంది. కడుపులో ఆత్మారాముడు గోల చేస్తున్నాడు. పొద్దున్నే లేచి ఓ గ్లాసు కాఫీ తాగి వచ్చాడు. అప్పటినుంచి వేటలో పడ్డాడు. మధ్యలో ఇతగాడు గుర్తుకొచ్చి అతనికోసం ఉదయం నుంచి పడిగాపులు కాస్తున్నాడు.

శశిధరరెడ్డి ఉదయం తొమ్మిదికి ఫ్యాక్టరీకి వచ్చాడు. ఆనందంగా అతన్ని పలకరించాడు. విష్ చేశాడు.



"ఏం సుబ్రావు ఇలా వచ్చావు- నాతో ఏమైనా పని వుందా?'' మిగతావారితో కరచాలనం చేస్తూ అడిగాడు శశిధర్.

"వీడి మొహం మండ, ఈ రోజు ఉదయం రమ్మని చెప్పి- మళ్లీ ఏం పని అని అడుగుతున్నా డేంటి!' అని మనసులో తిట్టుకుని 'రెడ్డొచ్చె మొదలా డులా' మళ్లీ చెప్పాడు.

"తమరు నాకు ఏ పదినిమిషాలు టైమిస్తే- మీతో పర్సనల్‌గా మాట్లాడాలి!''

"నీకూ నాకూ పర్సనల్ ఏంటి- కనీసం నువ్వు రాజకీయ నాయకుడివి కాదు- అరాచకీయ నాయ కుడివి కాదు-'' అని నవ్వాడు పాచిపళ్లు బయటపె డ్తూ.

చుట్టుపక్కల వున్న పెద్ద మనుషులు పగలబడి నవ్వారు.

పెద్దగా, తను కూడా, నవ్వక తప్పింది కాదు సుబ్బారావుకు.

"తమరితో భీమా గురించి కాస్త మాట్లాడదామ ని- అంతకు ముందు తమర్ని ఓ పదిసార్లు కలి శాను. ఇదేవిషయంలో, గుర్తు వుండే వుంటుంది-'' అంటూ బ్యాగు ఓపెన్ చేసి కాగితాలు- పుస్తకాలు బయటకు తియ్యబోయాడు.

"ఊ! ఆగు! ఆగు! నాకు కొంచెం పనుంది లోపల- ఓ పది నిమిషాల తరువాత పిలుస్తాను- కాస్త కూర్చో!'' అని చెప్పి ఆ మానవుడు లోపలికి పోయి నాలుగు గంటలైంది.

ఎవరెవరో వస్తున్నారు- కలుస్తున్నారు- పోతు న్నారు- కాని సుబ్రావుకు మటుకు ఇంటర్వ్యూ రాలేదు.

అయినా ఒకటి రెండుసార్లు తన కార్డు లోపలకి పంపించాడు- పియ్యే బయటకు వస్తే నస పెట్టాడు. అన్నిటికీ కూర్చోమన్నారనే సమాధానం!

ఇక తప్పలేదు శవజాగరణ చేయక!

ఇంతకీ సుబ్బారావు - ఎవరు- ఏమిటి- ఫ్లాష్ బ్యాక్ చూద్దాం-


అతను ఓ ప్రముఖ బీమా కంపెనీలో ఓ ఏజెంటు, బీమా సలహాదారుడు- ఆర్థిక సలహాదా రుడు- కుటుంబ సంరక్షకుడు, వగైరా పేర్లు తగి లించుకున్న వాడు. అతనికి చదువు అబ్బలేదు- కాని లోకజ్ఞానం చాలా ఎక్కువగా వుండటంతో అనాయాసంగా కాపీలు కొట్టి టెన్తు క్లాసు పాసయ్యా ననిపించుకున్నాడు.

అతని తెలివితేటలకు- అతని బద్ధకానికి ఎవరూ పిల్చి ఉద్యోగం ఇవ్వలేదు. సాధారణంగా అతని మొహం కొత్తవ్యక్తి చూస్తే మళ్లీ చూద్దామనుకోడు. అతను ఎంత జిడ్డో - అతని మొహం కూడ అంతే జిడ్డు. మాట్లాడే తెలివితేటలు కూడా లేవు.

అలా పనీపాటా లేకుండా - తల్లిదండ్రులకు గుండెలమీద కుంపటిలా తయారై పోయాడు. తండ్రి ఎన్నో వ్యాపారాలు పెట్టించాడు- అన్నింటినీ దివాళా తీయించాడు. ఎన్నో ప్రైవేటు షాపుల్లో పని కుదిర్చాడు కూసింత జీతం రాళ్లకు. అక్కడ నుండి ఓ నెల రోజుల్లో పారిపోయి వచ్చేవాడు- లేదా వాళ్లన్నా తరిమేసే వారు.

గంతకు తగ్గ బొంతలా ఏదోదూరపుచుట్టరికపు సంబంధాన్ని చేసుకున్నాడు. వాళ్లు కూడా వాళ్ల

# బెన్‌హర్‌లో కూడా లోపాలు



**బె**న్‌హర్- ప్రపంచవ్యాప్తంగా ఎనలేని ఖ్యాతినార్జించిన హాలీవుడ్ చిత్రం. ఎన్ని సార్లు చూసినా మళ్లీ మళ్లీ చూడాలనిపించే మహాద్భుత దృశ్య కావ్యం. ముఖ్యంగా చెప్పుకోవాలంటే ఈ చిత్రానికి ప్రాణం ఛారియట్ రేసే! క్లైమాక్స్‌కు కొంచెం ముందుగా వచ్చే ఈ రేస్ సినిమా చూసిన ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. అలాంటి ఈ రేస్‌లో పొరపాట్లు వున్నాయంటే ఎవరూ నమ్మరు. ఛారియట్ రేస్‌లో పాల్గొనే రథాల సంఖ్య లోనే ఈ పొరపాటు కన్పిస్తుంది. రేస్ ప్రారంభంలో రాజ్యాధినేత పోటీలో పాల్గొన్న తొమ్మిది మంది పేర్లను చదువుతూంటే వారిని రథాలతో తెరపై క్లోజప్‌లో కన్పిస్తారు. అంటే ఛారియట్ రేస్‌లో పాల్గొన్నవి తొమ్మిది రథాలే నన్న విషయం స్పష్టం. ఎరినా లోకి రథాలు ప్రవేశించే లాంగ్‌షాట్‌లో కూడా ఇవి తొమ్మిదేనని కన్పిస్తాయి. వీరంతా తొమ్మిది రౌండ్లు తిరుగుతూంటే లెక్కకు వీలుగా ఎరీనాలో 9 చేపబొమ్మల్ని చూపిస్తూ రౌండ్లు లెక్కిస్తుంటారు. ప్రధానంగా ఈ రేస్ బెన్‌హర్, మోసాల మధ్యే వుంటుంది. మోసాలా ఐదో రథసారధైతే బెన్‌హర్ తొమ్మిదోవాడుగా తెరపై వుంటారు.

రేస్ ప్రారంభమైన తర్వాత మొదట ఒక రథం నుజ్జునుజ్జు అయిపోతుంది.తర్వాత మరొకటి. ఆ తర్వాత ఏక కాలంలో మరో రెండు ఒకేచోట తుక్కుతుక్కు అయిపో తాయి. విరిగిన రథాలను గాయపడినసారథులను సైనికులు వెంట వెంటనే తొలగించే స్తుంటారు. ఆ తర్వాత మోసాలా రథ చక్రాలకు అమర్చిన ఇనుప బ్లేడ్ల వల్ల మరో రథం నేలకొరుగుతుంది. ఇప్పటివరకూ ఎరినాలో క్రష్ అయినవి ఐదు. మరో రౌండ్ తర్వాత బెన్‌హర్ రథం ఒక వారగా క్రష్ అయి పడివున్న రథం పైకి ఎక్కటం కన్పి స్తుంది. బెన్‌హర్ అదుపు తప్పి మళ్లీ యథాస్థానానికి వస్తాడు. ఈ సీన్ మనల్ని ఎంతో ఉత్కంఠతను కలిగిస్తుంది. అయితే ఈ రథం ఎలా క్రష్ అయిందో తెరపై చూపలేదు. కేవలం బెన్‌హర్ అదుపు తప్పటానికే ఉపయోగించుకున్నారు. ఇప్పటివరకూ క్రష్ అయిన రథాల సంఖ్య ఆరుగా తెరపై స్పష్టంగా కన్పించినట్లే!

ఇక మిగిలిన మూడు. బెన్‌హర్‌తో పోటీపడి మోసాలా రథం సైతం తల్లక్రిందుల వుతుంది. ఇక్కడే మనం పరిశీలనగా చూస్తే బెన్‌హర్ మోసాలా రథాలతో మరొకటి కన్పించాలి. కాని ఇంకా రెండు రథాలు బెన్‌హర్ రథం వెనుక వస్తాయి. పోటీలో పాల్గొన్న 9 రథాల తర్వాత వచ్చే ఆ పదో రథం ఎక్కడిది?

**- ప్రసాద్ నిష్టల వి.ఎస్.డి.**

మ్మాయి తెలివితేటల మీద- జాతకంపై నమ్మకం పెట్టుకుని ఇతగాడికిచ్చి పెళ్లి చేశారు. లక్ష్మి ఓర్పు గల ఇల్లాలు. అంతేగాక కాస్త చదువు ఒంటబట్టించు కుంది. కాబట్టి టీచరుగా పని చేస్తూ నాలుగు రాళ్లు మోసుకొస్తూ వుంటుంది.

పెళ్లయితే పిల్లలు పుట్టాలి కాబట్టి- బాబు, పాప పుట్టేశారు. పుట్టింతర్వాత పెరగాలి కాబట్టి పెరుగు తున్నారు. పిల్లలు పెరుగుతూంటే బడి దడి తప్పదు కాబట్టి తను పని చేస్తున్న బడిలోనే పడేసింది లక్ష్మి.

ఇలా కాలక్షేపం జరుగుతూండగా ఓ రోజు ఓ బీమా విస్తరణాధికారి వాళ్లింటికి వచ్చాడు, పాలసీ తగిలిద్దామని తగిలిద్దామని. సుబ్బారావు తండ్రి మాధవరావు శ్రద్ధగా వింటుండగా మన ప్రబుద్ధుడు అడ్డు తగులుకుంటూ వచ్చాడు తన లోకజ్ఞానాన్ని చాటుతూ.

''బీమా కంపెనీదంతా దగా, మోసం! మీదాంట్లో డబ్బులు రావాలంటే చచ్చిపోవాలి. చచ్చినవాడికే లాభం కాని - బతికిన వాడికి లేదు! మా డబ్బులకు వడ్డీ గిట్టుబాటు కాదు''

విస్తరణాధికారి వీరప్పకు నవ్వొచ్చింది. అతనితో బాటు వచ్చిన ఏజెంటు రత్నంకు వణుకు వచ్చింది ఇతగాడి అడ్డగోలు ప్రశ్నలకు.

''నువ్వు చాలా తెలివిగలవాడివి! చాలా బాగా ఆలోచిస్తావు!'' మెచ్చుకున్నాడు వీరప్ప.

మాధవరావుకు మతిపోయింది. తన పుత్రరత్నంను. వాడు పుట్టింతర్వాత మొదటిసారి మెచ్చుకున్న వెధవ వీరప్పే.

దాంతో సుబ్రావుకు గర్వం కలిగింది. తన తెలివితేటల మీద నమ్మకం కలిగింది. ఆ రోజు పాలసీ రాలేదు- ఏజెంటు రత్నం మటుకు మళ్లీ జన్మలో ఆ గుమ్మం ఎక్కకూడదనుకున్నాడు.

కాని వీరప్ప మటుకు వారితో పరిచయాన్ని వదులుకోలేదు- ఆ వీధిలో గాని- అటువైపుగాని పోతున్నప్పుడు వచ్చి ఓ అయిదునిమిషాలు మాట్లాడి పోతుండేవాడు.

ఓ రోజు ప్రతిపాదించాడు.

''మీ వాడు చాకులాగా వున్నాడు- అతను కనుక ఏజెన్సీ తీసుకుంటే దున్నేస్తాడు ''అని చెప్పాడు వీరప్ప.

''మా వాడి సంగతి నీకేం తెలుసు! వాడొట్టి వెధవ! నోట్లో నాలుక లేదు- ఎవరితోనూ సరిగా మాట్లాడలేదు- పైగా వాడికి లెక్కలే రావు- ఇప్పుడు చెప్పింది కాసేపటికి గుర్తుండదు'' మాధవరావు తేలిగ్గా తీసిపారేశాడు.

''మాకు ఇటువంటి వాళ్లే కావాలి సార్!'' చెప్పాడు వీరప్ప.

''మా వాడు ఒట్టి తెలివితక్కువ దద్దమ్మ! చదువు రాదు-''

''ఫర్లేదు సార్- మాకు అటువంటి వాళ్లే కావాలి'' మళ్లీ చెప్పాడు.

''ఓ అంటే నా రాదు- ఏ పనీ చెయ్యలేడు- గాలికి బలాదూరుగా తిరగమంటే వాడే నంబరు వన్ను!''

''వెరీ నైస్!''

''వాడికి సిగ్గూ ఎగ్గూ లేదు''

''మరీ మంచిది!''

''ఒక బాధ్యత లేదు. సంసారం లేదు. వాడికి పెళ్లి చేసి నేను చచ్చిపోతున్నాను- వాడ్ని వాడి కుటుంబాన్ని సాకలేక!'' వాపోయాడు.

''వండర్‌ఫుల్! అటువంటి వాడే కావాలి నాకు-''

''ఏందయ్యా! నువ్వు వాడ్ని తెగ మెచ్చుకుంటున్నావు- వాడికి తిండి దండగ అని అందరూ అనుకుంటూ వుంటే! వాడొట్టి మూర్ఖుడు- వాడికి తెలీదు- ఇంకోడు చెబితే వినడు-'' మాధవరావు కోపంగా చెప్పాడు.

తలూపాడు వీరప్ప.

''వాడు ఒకదానికి బదులు ఇంకో పాలసీ ఇస్తే తీసుకున్న వాడి గతి ఏం కాను''



అజ్ఞానమే ఆయుధంగా- మూర్ఖత్వమే ముచ్చటగా- జిడ్డుతనమే దొడ్డతనంగా- నిరుద్యోగమే వరంగా- అబద్ధాలే ఆలంబనగా రంగంలోకి చొచ్చుకుపోయాడు - సుబ్బారావు. వామనుడిలాగా బీమా రంగంలో తన విశ్వరూపం చూపాడు.

''వాడెవడో ఏదో అవుతాడని మానుకుంటామా?? పేషెంటు చచ్చిపోతాడని భయపడి డాక్టరు ఆపరేషను చేయకుండా వుంటాడా! అలాంటి భయాలు పెట్టుకోవద్దు. మన దేశంలో తెలివి తక్కువ వాళ్లే ఎక్కువగా వున్నారు- కాబట్టి వాళ్లదే రాజ్యం!'' వీరప్ప చెప్పాడు నవ్వుతూ.

''నీకుపాలసీలు అమ్మించి పెడితే నాకేం లాభంట?'' లా పాయింటు తీశాడు సుబ్బారావు''

ఇంక వీరప్ప అతనికొచ్చే ప్రయోజనాల గురించి క్లాసు తీసుకున్నాడు- ఆ రకంగా సుబ్రావు ఏజెంటుగా అవతారం ఎత్తాడు.

అజ్ఞానమే ఆయుధంగా- మూర్ఖత్వమే ముచ్చటగా- జిడ్డుతనమే దొడ్డతనంగా- నిరుద్యోగమే వరంగా- అబద్ధాలే ఆలంబనగా రంగంలోకి చొచ్చుకుపోయాడు - సుబ్బారావు.

వామనుడిలాగా బీమారంగంలో తన విశ్వరూపం చూపాడు.

కొత్త బిచ్చగాడు పొద్దెరుగడు లాగా అతను ఉదయం నుండి రాత్రిదాకా ఒకటే తిరుగుడు! ఒకటే పరుగు! ఎక్కని గుమ్మం లేదు- దిగని గుమ్మం లేదు- ఇన్సూరెన్సు ఏజెంటు పదవిని ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా పదవి లాగా భావించి అతను కలవని మానవుడు లేడు- ఆ చుట్టుపక్కల గ్రామాల్లో- ఆ వూళ్లో!

'నందోరాజభవిష్యతి' చందాన పాలసీ మీద లాభాలు- ప్రయోజనాలు నోటికొచ్చినట్టు చెప్పేసేవాడు.

ఇతని దెబ్బకు ఎప్పటినుండో ఆ రంగంలో ప్రసిద్ధులు అయిన వాళ్లు కూడా షేక్ మస్తాన్‌లాగా షేక్ అయిపోయి - షేపులు లేకుండా పారిపోయారు.

మొదటిసంవత్సరంలోనే దాదాపు మూడొందల పాలసీలు చేసి మూడు లక్షలపైనే డబ్బు సంపాదించాడు - కమీషన్ల రూపంలో.

మొదటి పాలసీ మీద కమీషన్ చేతులు పడేసరికి నెత్తురు మరిగిన పులిలాగా విజృంభించాడు.


త్వరలోనే మోటారు సైకిలు కొన్నాడు- తన వేషభాషలు మార్చివేశాడు.

గ్రామాలకు పోతే వారి భాషలో మాట్లాడ్డమే కాకుండా వారిలా వేషాలు వేసేవాడు. చిన్న పెద్ద ముసలి ముతక- బీద బిక్కి అన్న భేదం లేకుండా అందరినీ పలకరించేవాడు.

అందర్లో కలిసిపోయేవాడు.

ఏదో ఒక చిన్న పాలసీ ఇవ్వంది వదిలి పెట్టేవాడు కాదు. దీనంగా మొహం పెట్టి - రేపే లోకం అంతమయిపోతుందన్నంత హంగామా సృష్టించేవాడు పోయిన చోట!

''రేపు నువ్వు చచ్చావే అనుకో- నీ పెళ్లాం



ముండ మోస్తుంది- ఆ పైన ఏం చేస్తుంది బ్రతకాలంటే!'' అని మొరటోళ్ల దగ్గర-

''మీకేమన్నా అయితే మీ ఫ్యామిలీ రోడ్డు మీద పడాల్సి వస్తుంది కదుసార్!'' అని కొంచెం సెన్సిటివ్ పీపుల్సు దగ్గర-

''వున్నట్టుండి మీ ఆదాయం మీ కుటుంబానికి ఆగిపోయింద నుకోండి.. అదే ఆదాయం ఆ కుటుంబానికి మీరు లేకపోయినా అందాలంటే ఏం చేయాలని?'' కొంచెం లెక్కలు వేసుకునే వాళ్ల దగ్గర-

''మీకేమన్నా అయితే మీ వాడి చదువు ఆగిపోతుంది కదు సారూ - మీ అమ్మాయి పెళ్లి ఆగిపోదా సారూ!'' అంటూ మధ్యతరగతి మానవుల దగ్గర-

''జరగరానిది మీ ఆయనకు జరిగితే నీ బ్రతుకు ఏమవుతుంది చెల్లమ్మా!'' అంటూ ఆడవాళ్ల దగ్గర.

భయపెట్టి పాలసీలు చేసే వాడు. ఇలా భయపెట్టడం అతగాడు డాక్టర్ల దగ్గర నేర్చుకున్నాడు- ''కాన్పు కష్టమవుతుంది, పెద్దప్రాణానికే ముప్పు'' అని అర్జెంటుగా ఆపరేషన్ చెయ్యకపోతే మాది పూచీ కాదు- ప్రాణానికి గ్యారంటీ యివ్వలేమని'' చెప్పే పెద్ద డాక్టర్ల దగ్గర చూసి, భయపెట్టి బతకడం నేర్చుకున్నాడు సుబ్రావు.



శిధర్‌రెడ్డి వ్యాపారవేత్త! పారిశ్రామికవేత్త! పెద్ద బుర్ర లేకపోయినా అరచేతిలో అదృష్టరేఖ జెర్రిపోతులా వుండటంతో పట్టిందల్లా బంగారమై వెలిగిపోతున్నాడు. అతనికి అంత డబ్బు కట్టే స్తోమత వుందని గ్రహించి అతనికోసం వలపన్ని చాలాసార్లు ఎటాక్ చేశాడు. చిత్రంగా వలలో పడ్డట్టు పడి- లేచి పరిగెత్తుకు పారిపోతున్నాడు.

లైసెన్సు తీసుకున్న మూడు సంవత్సరాల్లోనే ఓ వెలుగు వెలిగిపోయాడు. అతని ఆఫీసు టార్గెట్లు రెట్టింపు అందుకున్నాయి. అతను వీరప్ప అదిరిపోయే నూతన వ్యాపారం అందించాడు. సుబ్రావు ఎన్నో సన్మానాలు, ప్రశంసాపత్రాలు అందుకున్నాడు- వీరప్పకూ అందించాడు.

అంతటి ఘన చరిత్ర కలిగిన సుబ్బారావుకు ఓ పెద్ద పాలసీ చేయించాలని మనసులో పడింది. కనీసం కోటిరూపాయల పాలసీ చేయించాలని నిర్ణయించుకున్నాడు. దానికి గొర్రె ఎవడు దొరుకుతాడా అని ఆలోచించి శిధర్ రెడ్డిని ఎంచుకున్నాడు.

శిధర్ రెడ్డి వ్యాపారవేత్త! పారిశ్రామికవేత్త! పెద్ద బుర్ర లేకపోయినా అరచేతిలో అదృష్టరేఖ జెర్రిపోతులా వుండటంతో పట్టిందల్లా బంగారమై వెలిగిపోతున్నాడు. అతనికి అంత డబ్బు కట్టే స్తోమత వుందని గ్రహించి అతనికోసం వలపన్ని చాలాసార్లు ఎటాక్ చేశాడు. చిత్రంగా వలలో పడ్డట్టు పడి- లేచి పరిగెత్తుకు పారిపోతున్నాడు.

ఆ క్రమంలో ఎన్నోసార్లు కలవడం, మాట్లాడ్డం, ఎన్నోసార్లు తప్పించుకోవడం జరుగుతున్నది- ఇప్పటికి ఓ పాతికసార్లు ఇది జరిగి వుంటుంది మరి.

మనసులో తిట్టుకుంటూ వుండగా సదరు శిధర్ రెడ్డి బయటికొచ్చాడు- అందరూ నిల్చున్నారు-

''మీ అందరి భోజనాలూ అయ్యాయా - లేకపోతే క్యాంటీనుకు రండి మీకు ఫ్రీగా భోజనాలు పెడతారు!'' చెప్పాడు అక్కడున్నవారిని ఉద్దేశించి- అడుక్కునేవారికి ముష్టిపెట్టినట్టు.

సుబ్బారావు అందరినీ చూశాడు- వాళ్లల్లో చాలా మంది డొనేషన్లకోసం- రికమెండేషన్ల కోసం వచ్చారు. ధైర్యం చేసి అడిగాడు.

''సార్! నాకు ఓ పదినిమిషాలు టైమిస్తే- ''

''అరే! నువ్వింకా యిక్కడే వున్నావా- ఎప్పుడొచ్చావు?'' శిధర రెడ్డి

''ఎప్పుడు రావడమేమిటి- అసలు పోతేగా!'' ఏడ్పుమొహంతో అన్నాడు. పొద్దున్న ఎనిమిది నుండి ఇక్కడే పడున్నాను. ఆఖరికి టిఫెను కూడా చెయ్యలేదు''

''అయ్యో! నీపన్లు చూసుకు రావాల్సింది. నాకు ఒక్క క్షణం తీరడం లేదు- ఇప్పుడు మీటింగుకు వెడుతున్నాను, రేపు చూద్దాం'' చెప్పాడు శిధర రెడ్డి.

''రేపు నాకు కొంచెం పనుంది. ఎల్లుండి రమ్మంటారా?''

''ఎల్లుండి నే ఊళ్లో వుండను- తర్వాత ఫోన్ చేసిరా!'' చెప్పాడు శిధర రెడ్డి- మొహం చీదరగా బెట్టి అడుక్కునేవాడ్ని చూసినట్టు.

ఓ రెండు రోజులతర్వాత ఫోన్ చేసి వెళ్లాడు.

''అర్జెంటు పనిలో వున్నా! మళ్లీ కలు'' అని చెప్పాడు ఓ మూడుగంటలు కూర్చోబెట్టి-

ఓ వారం తర్వాత కలిస్తే ''నీతో తీరికగా మాట్లాడాలయ్యా ఇప్పుడు నాకు కుదరదు- మళ్లీ కలు'' అన్నాడు శిధర్ రెడ్డి ఓ రోజల్లా కూర్చోబెట్టి- తాపీగా.

ఇంకోరోజు కలిస్తే ''అస్సలు - ఎందుకు నా చుట్టూ తిరుగుతున్నావు నీకు డొనేషన్ కావాలా?'' అని అడిగాడు-

దాంతో చిర్రెత్తుకొచ్చింది సుబ్బారావుకు.

చెప్పుకొచ్చాడు! సుబ్బారావు ఓపిగ్గా తన కోపము తనకు శత్రువు అని గుర్తుచేసుకుంటూ, అర్థం చేసుకున్నట్లు తలాడించాడు శిధర్ రెడ్డి.

''ఓహో!'' అడుక్కోవడానికి వచ్చావా?''

''అయ్యా! అడుక్కోవడానిక్కాదండీ- పాలసీ అడగడానికి వచ్చాను- '' సరిచేశాడు సుబ్బారావు.

''అదే లేవయ్యా! ఏదేతైనేం లే!'' చికాకు పడ్డాడు.

''పాలసీ ప్రయోజనాల గురించి నన్ను నాలుగు ముక్కలు చెప్పనిస్తే'' - నీళ్లు నమిలాడు సుబ్బారావు అతను కూర్చోమనకుండా కుర్చీలో కూర్చుంటూ.

''అరె! నాకు అప్పాయింట్ మెంటుంది కాని- ఈసారి వచ్చేటప్పుడు మీ ఆఫీసర్ని పట్టుకురా!'' ఇంకో మాటకు అవకాశం లేకుండా వెళ్లిపోయాడు శిధరరెడ్డి. సుబ్బారావు పళ్లు పటపట కొరికాడు.

ఓ వారం తర్వాత వీరప్పను పట్టుకుని ఫ్యాక్టరీకి వచ్చాడు షరా మామూలూ! బయట కూర్చోవలసి వచ్చింది గంటలు గంటలు.

''వాట్ నాన్సెన్స్! నా అంతటి ఆఫీసరుకు ఇంత టైము వేస్టు చేయిస్తావా? ముందుగా అప్పాయింట్మెంటు తీసుకోవద్దూ- ?'' అంటూ వీరప్ప ధాం ధూం అని ఎగిరాడు సుబ్బారావు మీద.

సుబ్బారావు శిధరరెడ్డి ఛాంబర్ లోకి దూసుకుపోయాడు తనకు ఇంటర్వ్యూ ఇమ్మని అడగటానికి. లోపల అతను కొందరు ఆడవాళ్లతో పిచ్చాపాటి మాట్లాడుతూ కనిపించాడు. వాళ్లు కిలకిలా నవ్వుతున్నారు. సీను మంచి రసకందాయంలో వుంది.

''గెటవుట్ ఫూల్! నేను పిల్చినప్పుడు రా!'' అని కసురుకున్నాడు. ''సారీ'' చెప్పి బయటకొచ్చాడు- సుబ్బారావు తన బ్రతుకును - తన వృత్తిని తిట్టుకుంటూ. ఛూ ఛూ! బీమా వృత్తి అంటే వూంఛ వృత్తి అయిపోయింది వీళ్ల దృష్టిలో- వీళ్లంతా ఏజెంటులను ఉద్ధరించడం కోసం పాలసీలు చేస్తున్నట్లు పోజులు పెడతారు. ఏదన్నా జరిగినప్పుడు తెలుస్తుంది ఏజెంటు విలువ- వాళ్ల సేవ విలువ!

''గురుగారూ! మీరింటికి వెళ్లండి- వీడి సంగతి నేను చూసుకుంటా! అంటూ సుబ్బారావు తను కూడా ఇంటికి పోయాడు.

రెండు రోజుల తర్వాత శిధర రెడ్డి మనిషిని పంపించాడు అర్జెంటుగా సుబ్బారావును పట్టుకుని రమ్మని.

ముందు టైము లేదని బెట్టు చేసినా- మరీ బెట్టుకు పోతే మొదటికే మోసం వస్తుందని గ్రహించి రెక్కలు కట్టుకు వాలాడు.

''సుబ్రావు! నాదో కోటి రూపాయల పాలసీ రాసుకో- ఏది రాస్తావు- నాకేం తెల్సుకాని- ఏది బెస్టు అయితే అది రాసుకో!' అని చెప్పాడు.

వందల పాలసీల్లో సుబ్బారావుకు వచ్చినవి తెలిసినవి రెండే రెండు పాలసీలే కాబట్టి గుడ్డిగా దాంలో ఒకటి రాసి ప్రీమియం డబ్బులు వసూలు చేసి జేబులో వేసుకుని వీరప్ప దగ్గరకి వచ్చాడు.

వీరప్ప ఆశ్చర్యపోయి అడిగాడు ''సుబ్బులూ! వాడ్ని ఎలా బుట్టలో పెట్టావురా?''

''అది ట్రేడు సీక్రెట్టులే సారు- నీకు చెప్పకూడదు'' అన్నాడు.

''బాబ్బాబు- నీకు పుణ్యం వుంటుంది- ఇదొక్కటి చెప్పు లేకపోతే నాకు గుండె నొప్పి వస్తుంది'' కాళ్లు పట్టుకున్నంత పని చేశాడు.

బ్రతిమాలించుకుని అసలు విషయం చెప్పాడు.

''శిధరరెడ్డికి ఈ మధ్య అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్లు వచ్చాయట ఇంత డబ్బు డొనేషన్ ఇవ్వలేకపోతే లేపేస్తాం! అంటూ - అలా అతని ప్రాణానికి ముప్పు వాటి ల్లింది రాడికల్స్ నుండి అందుకని నేను గుర్తుకు వచ్చాను'' చెప్పాడు సుబ్బారావు. ఆ ర్యాడికలు ఎవరో వీరప్పకు అర్థమైంది.

★